క్లుప్తంగా

ఉత్తమ సేవలకు ప్రశంస



ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న శ్రీనివాస్

టేక్మాల్(మెదక్): మండలంలోని అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన సూర్య శ్రీనివాస్ ఏడుపాయాలలోని వన దుర్గాభవాని దేవాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఉత్తమ సేవలను గుర్తించి, రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మెదక్‌లో శుక్రవారం జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. దేవాదాయశాఖలో ప్రజలకు ఉత్తమ సేవలను అందించిన ప్రశంసపత్రాన్ని అందుకున్న సూర్య శ్రీనివాస్‌ను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తోటి మిత్రులు, అచ్చన్నపల్లి గ్రామస్తులు అభినందించారు.

42 మందికి అవార్డులు

మెదక్ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలందించిన 42 మందికి శుక్రవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అవార్డులు, ప్రశంస పత్రాలు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో మెదక్, తూప్రాన్ ఆర్డీఓలు సాయిరాం, శ్యాంప్రకాశ్, జెడ్పీసీఈఓ వెంకట శైలేశ్, డీఆర్డీఓ శ్రీనివాస్, డీపీఓ సాయిబాబా, మైనింగ్ అధికారి జయరాజ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి విజయలక్ష్మి, చీఫ్ ప్లానింగ్ అధికారి కాసీం, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, డీడబ్ల్యూఓ బ్రాహ్మజీ, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఏసయ్య, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్ రావు, మత్స్యశాఖ అధికారిణి రజినివద్యా, డీవీఓహెచ్ఓ విజయశంకర్‌రెడ్డి, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రవి ప్రసాద్, జిల్లాలోని 42శాఖల అధికారులకు అవార్డులను అందజేశారు . చిన్నశంకరంపేటఉత్తమ తహసీల్దార్‌గా తహసీల్దార్ మహేందర్‌గౌడ్‌కు రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందించారు.

మైనార్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మెదక్ బృందం



రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మెదక్ బృందం

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ మెదక్ బృందం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు ముహమ్మద్ అఫ్జల్, టేక్మాల్ ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముహమ్మద్ సలీం, ముహమ్మద్ రియాజుద్దీన్, ముహమ్మద్ ఇంతియాజుద్దీన్, ఖజా షఫీక్ ముహిద్దీన్, గులాం సజాద్‌లు ఆయన కార్యాలయంలో కలుసుకొని అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల అందజేత

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ తండా మినీ అంగన్‌వాడీ కేంద్రానికి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బోయిని కృష్ణ కుర్చీలు బహూకరించాడు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మినీ అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల సౌకర్యం కోసం 14 మినీ కుర్చీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కురుమ శేఖులు, పంచాయతీ కార్యదర్శి సలీం, మాజీ సర్పంచ్ శంకరయ్య, నాయకులు సంతోష్‌కుమార్, శ్రీనివాస్, ప్రవీన్, బోజ్యా, శంకర్‌నాయక్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో జరుపుకుందాం

కొండపాక(గజ్వేల్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేదినిపూర్ రైతు వేదికల్లో శనివారం నిర్వహించబోయే సమావేశ ఏర్పాట్లను శుక్రవారం రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్ పరిశీలించారు. సర్పంచ్‌లు పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి, బచ్చలి మహిపాల్, ఎంపీటీసీ భూములుగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టరు పాల శంకర్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

వర్గల్(గజ్వేల్): రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సర్పంచ్ కటికె సంధ్యజాని ఆవిష్కరించారు. విగ్రహం ఏర్పాటుకు సర్పంచ్ దంపతులు రూ.1,50,000 నిధులు వెచ్చించారు. ఎంపీటీసీ గొడుగు జనార్ధన్, ఉపసర్పంచ్ శ్రీరాంలక్ష్మణ్, పాల్గొన్నారు.

శ్రీమేధా పారితోషికానికి వర్గల్ విద్యార్థి ఎంపిక

వర్గల్(గజ్వేల్): ప్రతిష్టాత్మకమైన శ్రీమేధా చారిటబుల్ ట్రస్ట్ పారితోషికానికి వర్గల్ జడ్పీహైస్కూల్ నుంచి రవికుమార్ ఎంపికయ్యాడు. ట్రస్ట్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాడు. దీంతో అతనికి ఉన్నత చదువులకు అయ్యే ఖర్చులను చదివినంత కాలం (ఫీజు, హాస్టల్ ఖర్చులు సహా) శ్రీమేధాట్రస్ట్ భరిస్తుందని హెచ్ఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



పెద్దశంకరంపేటలో ..



చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ పాఠశాలలో..



మెదక్ మున్సిపాలిటీ: జిల్లా గ్రంథాలయం వద్ద ..



టేక్మాల్(మెదక్): మండలంలో..



మెదక్ కలెక్టరేట్: జెడ్పీ కార్యాలయం వద్ద ఉత్సవాల్లో జెడ్పీచైర్మన్ హేమలత

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.



రామాయంపేట(మెదక్): జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



మనోహరాబాద్‌లో..



కొల్చారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ..

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ..

ఉత్సవాల్లో అందరూ పాల్గొనాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాలు ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాబియ నాయక్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శివకుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్, మండల అధ్యక్షుడు శేఖర్, పట్టణాధ్యక్షుడు భిక్షపతి, నగేశ్, ఆంజనేయులు గౌడ్, శ్రీధర్ గుప్తా, హబీబ్‌ఖాన్ పాల్గొన్నారు.



నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మున్సిపల్ కార్యాలయం వద్ద..

నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ నయీమ్, జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో శ్రీనివాస్, కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మార్టిన్ లూథర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల భాగంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



మెదక్ మున్సిపాలిటీ: జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



శివ్వంపేటలో ..



రేగోడ్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ..



అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



వెల్దుర్తిలో ..



నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో..

సభలను విజయవంతం చేయాలి



శివ్వంపేట(నర్సాపూర్): మాట్లాడుతున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

కౌడిపల్లి(నర్సాపూర్): రైతు వేదికల వద్ద నిర్వహించే రైతు దినోత్సవం రైతు సభలను విజయవంతం చేయాలని ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి, మహ్మద్‌నగర్, తునికి రైతు వేదికల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతుబంధు సమితి సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని రైతు వేదికల వద్ద రైతుసభలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ కమలాద్రి, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, మండల రైతుబంధు అధ్యక్షుడు రామాగౌడ్, జిల్లా సభ్యుడు శివాంజనేయులు, ఏఓ స్వప్న, ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, సృజన, దివ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలనిల్సిందిగా కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ అనీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలను శనివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభిస్తారని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య తెలిపారు. శివ్వంపేట, గోమారం, దొంతి, రత్నపూర్ గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలను ప్రారంభించి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

టేక్మాల్(మెదక్): ప్రభుత్వం చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిపే రైతు దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పెద్దశంకరంపేట ఇన్‌చార్జ్ ఏడీఏ రాంప్రసాద్ ఓ ప్రకటనలో కోరారు. టేక్మాల్ మండలంలో 5 క్లస్టర్‌లు ఉన్నాయని, ఒక్కో క్లస్టర్‌లో వెయ్యి నుంచి రెండు వేల మంది రైతులతో ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రైతు దినోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో పాటూ రైతులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు.

ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా శనివారం రైతువేదిక వద్ద నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ మన్సూర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఏఓ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన కోటమ్మ ఉత్సవాలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని బూర్గుపల్లిలో కోటమ్మ ఉత్సవాలు ముగిశాయి. శుక్రవారం చివరి రోజు అమ్మవారి ఆలయం చుట్టూ పాసిబండ్లను ఊరేగించారు. ఐదు రోజులు గా కొనసాగిన ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **విరాళం అందజేత**

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి పంచాయతీ పరిధిలోని శేరీల గ్రామంలో మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సంతోష్ కుమార్ రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, చిన్నింగి కిష్టయ్య, మల్లేశం, నాగరాజు పాల్గొన్నారు.

◆ **పరామర్శ**

రామాయంపేట(మెదక్): సిద్దిపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామాయంపేటకు చెందిన దేవుని పుష్ప కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్సీ వెంట దామరచెరువు, రజాక్‌పల్లి సర్పంచ్‌లు శివప్రసాదరావు, నాగరాజు, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు అక్షయ్ కుమార్, నాయకులు ఉన్నారు.

◆ **ఆర్థికసాయం**

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి పొట్టకూటి కోసం వచ్చి, సంఘం పరిధిలోని ఆరు గ్రామాల్లో దాదాపు 50 మందికి పైగా కొనుగోలు కేంద్రాల్లో హమాలీలుగా పని చేస్తున్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్ కుమార్ కూలీలు రైతులకు ఇబ్బంది కలగకుండా పనిచేసినందుకు అభినందిస్తూ, వారికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు దుర్గేశ్‌గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రమేశ్, సీఈఓ నవీన్, నాయకులు గంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

◆ **పశుగ్రాసం అందజేత**



శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నున్న గోశాలకు దాత పశుగ్రాసం అందజేశారు. ఉసిరికపల్లి గ్రామానికి చెందిన వేణుకుమార్‌గుప్తా శుక్రవారం ట్రాక్టర్ లోడుతో తీసుకొచ్చిన ఎండు పశుగ్రాసం గోశాల నిర్వాహకులకు అందజేశారు.

◆ **చేయూత**

పాపన్నపేట(మెదక్): పదో తరగతి పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన దివ్యకు పాపన్నపేట మండల పీఆర్టీయూ శాఖ శుక్రవారం ఆర్థికసాయం చేసింది. మండలంలోని పొడిచన్‌పల్లికి చెందిన దివ్య తల్లి దండ్రులు చనిపోగా అమ్మమ్మ దగ్గర చదువుతూ.. ఇటీవల జరిగిన పదోతరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచింది. ఈ మేరకు పాపన్నపేట మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాధవా రెడ్డి, రాజు, పత్రిక సంపాదక వర్గ సభ్యులు వెంకట రామిరెడ్డి, రాజయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, భవాని ప్రసాద్, శ్యాంసన్ రెడ్డి, విక్రాంత్, స్వామి, సిద్దయ్య, వరలక్ష్మి, వనిత సులక్ష్మి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

◆ **దరఖాస్తుల ఆహ్వానం**

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేసేందుకు ఆసక్తిగల అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని డీఎండబ్ల్యూఎ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్ట్(1), టీజీటీ ఇంగ్లీష్(1), టీజీటీ సోషల్(1), పీజీటీ ఇంగ్లీష్(1), పీజీటీ ఉర్దు(1), పీజీటీ ఫిజికల్ సైన్స్(1), టీజీటీ హిందీ(1), జేఎల్ బోటనీ(1), జెఎల్ తెలుగు(1), జెఎల్ ఇంగ్లీష్(1), పీసీఈ(1) ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 5 సాయంత్రంలోగా సంగారెడ్డిలోని ఆర్ఎస్‌సీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. పూర్తి సమాచారం కోసం 7673917990 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): రానున్న రోజుల్లో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెల్దుర్తిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మార్చిందని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతాంగానికి నష్టపరిహారం అందించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. సమావేశంలో మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సేవాదళ్ మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి

సభలో రైతుల పక్షాన ప్రశ్నిస్తాం

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్

మెదక్‌జోన్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3న రైతువేదికల్లో నిర్వహించే రైతు దినోత్సవ ఉత్సవాల్లో అన్నదాతలతో పాటు సభలో పాల్గొని, రైతుల పక్షాన అధికారులను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తామని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు మాఫీ చేస్తామన్న రుణమాఫీ ఏమైందనీ, వర్షాల వల్ల నష్టపోయిన రైతులకి ఇస్తానన్న ఎకరాకు రూ. 10 వేలు ఎందుకు ఇవ్వడం లేదని పలు అంశాలపై నిలదీస్తామన్నారు. సమావేశంలో బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు రాహుల్, శశాంక్, నందు, సంపత్, రాజేష్, అశ్వత్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీష్

సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



నర్సాపూర్ రూరల్: సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



శివ్వంపేటలో..

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్ ఆవిష్కరించారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

మెదక్ మున్సిపాలిటీ: నిరుపేదలకు అండగా ఎల్లప్పుడూ సీఎం సహాయ నిధి ఉంటుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని మేరు సంఘం నాయకులు తమ సంఘానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ దేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, వసంత్ రాజ్, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, పాపన్నపేట్ మండలం రైతుబంధు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్యామ్, వెంకట్, ఎంపీటీసీ ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి